# కర్నూలు । నంద్యాల వార్త

13 సెప్టెంబర్ . 2023 బుధవారం పేజీలు 4


# సరిహద్దు రాళ్లు పాతండి

**: రీసర్వే ప్రక్రియపై జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్ష..**



2లో

**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** రీ సర్వే కి సంబంధించి స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్‌లు, ఎంపీడీఓ లు, హౌసింగ్ ఇంజనీర్ లతో హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి స్టోన్ ప్లాన్టేషన్లో ఒక్క రోవర్ కి 100 స్టోన్స్ ప్లాంటేషన్ చేయాలని చెప్పడం జరిగిందని, కొన్ని గ్రామాల్లో 100 కి పైగా చేస్తుంటే కొన్ని గ్రామాలు మాత్రం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం లేదని ముఖ్యంగా గూడూరు, కోడుమూరు మండలాలు తక్కువగా చేస్తున్నారని ఈ విధంగా చేస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరన్నారు. రోవర్ కి 100 కి పైగా స్టోన్ ప్లాంటేషన్ చేస్తే తప్ప నిర్దేశించిన లక్ష్యాలను సాధించలేమని, ఇప్పటినుండి రోవర్ కి 100 కి తక్కువగా ఎవరైనా చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.. హౌసింగ్ కు సంబంధించి బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి బేస్మెంట్ స్థాయికి జీరో పురోగతి నమోదు చేసిన ఆస్పరి, కోడుమూరు ఎంపిడిఓ లతో మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలు రోజుకి 5, 3 ఉన్నప్పటికీ కూడా జీరో పురోగతి నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తి కావాల్సిన ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి కౌతాళం, వెల్దుర్తి, ఓర్వకల్లు, ఎమ్మిగనూరు మండలాల్లో పెండింగ్ లో ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎమ్మిగనూరు, కౌతాళం మండలాలలో...

## జిల్లాలో 21,989 ఓట్లను.. ఓటరు జాబితాలో చేర్చాలి

**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో పేర్ల సవరణ ప్రక్రియకు సంబంధించి వేగవంతం చేసి ఈనెల 15 లోగ పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సమూన్ జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ ప్రతే ్యక ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణకు సంబంధించి 75,259 ఓటర్లను పున:పరిశీలించి నివేదికలను సమర్పించాలన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన 27,194 బోగస్ ఓట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొలగించామని వివరించారు. 6,7,8 ఫారాలకు సంబంధించిన స్వీకరించిన 42,843 ధరఖాస్తులలో 18,433 ఓటరు జాబితాలో పొందుపరిచామని పెండింగ్‌లో ఉన్న 21,989 క్లైమ్స్‌ను నాలుగు రోజుల్లో పూర్తిచేస్తామని కలెక్టరు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. డూప్లికేట్, సిఫ్టెడ్, డెత్ ఓటర్లకు సంబంధించి 47,432 ఓట్లను జాబితాలో సవరించామన్నారు. తొలగించిన ఓట్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 26,587 ఓట్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి 4 రోజుల్లో పూర్తిచేస్తామన్నారు. జంక్ క్యారెక్టర్‌కు సంబంధించి 105 ఓటర్లను, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉండి పెండింగ్‌లో వున్న 3908 గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాలో పొందుపరుస్తామన్నారు. ఈనెల 15లోగ స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈఆర్వోలను, ఎఈఆర్వోలను కలెక్టరు అదేశించారు. సమావేశంలో సిబ ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టుపై నారా లోకేష్ .. నాయకులపై ఆగ్రహం..!

- అరెస్టు సమయంలో జనాన్ని సమీకరించడంలో నాయకత్వం ఘోరంగా విఫలమయింది
- కౌంటర్ స్టేట్‌మెంటులు కూడ ఇవ్వలేని స్థితిలో నంద్యాల నాయకత్వం
- పదవులు అనుభవించారు.. నాయకున్ని కాపాడుకోలేరా?



**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి అరెస్టును అడ్డుకోలేని నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులపై టిడిపి జాతీయ కార్యదర్శి యువగళం నేత నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. జిల్లా టిడిపి నాయకులకు అరెస్టు విషయం తెలిసినప్పటికి కార్యకర్తలను సమీకరించడంలో పార్టీ నాయకులు విఫలమయ్యారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఈవార్త హల్‌చల్‌చేస్తోంది. కొత్త నాయకుల కోసం పార్టీ అన్వేషిస్తున్నట్లు సమాచారం.**

**నంద్యాల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు పార్టీ ఎంతో ఉపయోగపడిందని ఎన్నెన్నో ఉన్నత పదవులు ఇచ్చిందని పార్టీ వర్గాల బోగట్టా. ఉప ఎన్నికల్లో కోట్లాది రూపాయలు నంద్యాల నియోజకవర్గం కోసం ఖర్చుచేసినప్పటికి నాయకులు పార్టీకి ఏమాత్రం ఉపయోగపడలేదనా ్నరు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలోకి బలమైన నాయకులు చేరుతుంటే నంద్యాల జిల్లాలోని నాయకులు వద్దంటున్నారు కదా? ఇది నిజమే కదా అని సన్నిహితుల వద్ద వాపోయినట్లు పార్టీ వర్గాల బోగట్టా. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులు ఉన్నారు. ఎంతో మందికి టిడిపి పార్టీ పదవులు ఇచ్చింది. మంత్రి పదవుల విషయంలో ప్రాధాన్యత ఇచ్చింది, కానీ నాయకులు జనాన్ని సమీకరించడంలో నాయకులు విఫలమయినట్లు నారా లోకేష్ ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల బోగట్టా. స్థానిక పాలకపక్ష రాజకీయ నాయకులు, స్థాయిలేని నాయకులు చంద్రబాబు నాయుడును విమర్శిసు ్తన్న మాటలను కూడ టిడిపి నాయకులు కౌంటర్ స్టేట్‌మెంటు ఇవ్వడంలో ఘోరంగా విఫలమయ్యారని ఇతర రాయలసీమ జిల్లా నుంచి వచ్చిన టిడిపి నాయకులు లోకేష్ వద్ద తమ బాధను వ్యక్తం చేశారని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అరెస్టును నంద్యాల్లో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అడ్డుకొని ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదని లోకేష్ వద్ద పార్టీ శ్రేణులు అవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈవిషయాలపై నారా లోకేష్ నంద్యాల టిడిపి నాయకులపై ఆగ్రహంగా ఉన్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈపరిణామాలు ఎంతదూరం వెళ్తాయో భవిష్యత్తులో తేలనుంది.

# అవుకు మండల అభివృద్ధికి అధికారులు సహకరించాలి

- మండలఅధికారుల పై ఆగ్రహం వ్యక్తం
- పనిచేయడం నచ్చకుంటే వేరే చోటుకు వెళ్లండి
- అధికారులు నీతి నిజాయితీతో పనిచేయాలి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**అవుకు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** అవుకు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి అధ్య క్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. కొంత మంది అధికారుల పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఏదైనా సమస్య తలెత్తితే మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి దృష్టికిగాని, ఎమ్మెల్యే దృష్టికిగాని తీసుకువచ్చి ఆ సమస్య పరిష్కారమయ్యేటట్లు చర్యలు తీసుకోవాని అధికారులకు సూచించారు. అన్ని మండలాల్లో పంటనష్ట పరిహారం రైతుభరోసా లాంటి ఎన్నో పథకాలు రైతులకు అందించడంలో ముందుంటే అవుకు మండలంలో మాత్రం రైతులకు సంబంధించిన విషయాలలో మాత్రం వెనుకబడి ఉండడం వ్యవసాయాధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జలజీవన్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి పైప్‌లైన్ ద్వారా కుళాయి కనెక్షన్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నడుంకట్టిందని అందులో భాగంగానే బనగానపల్లె నియోజకవర్గంలో దాదాపు రూ.100కోట్లు నిధులు మంజూరయ్యాయని అయితే గ్రామీణ ప్రాంతాలకు తరలించే మంచినీటి పైప్‌కనెక్షన్ల ద్వారా చెన్నంపల్లె గ్రామంలో కొంత మంది రైతులు పొలాలకు వినియోగించుకుంటూ ఉంటే అధికారులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. తమ విధులు సక్రమంగా నిర్వహించాలని అలా నిర్వహించని అధికారులు ఎవరైనా ఉంటే తమ నియోజకవర్గాన్ని వీడిచి వేరే నియోజకవర్గానికి వెళ్లాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులను హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల కోసం బనగానపల్లె నియోజకవర్గంలో అన్ని మండలాల్లో రూ.5కోట్లు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు జరుగుతుంటే అవుకు మండలంలో మాత్రం అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాల పై ప్రతిపాదన ఇవ్వకుండా స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అవుకు ఎంపిడివో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్అండ్‌బీ డిజిటల్ ఇంజనీర్, మండల విద్యాశాఖఅధికారి శ్రీధర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా, పంచాయతీరాజ్ ఏఈ గౌస్, ఉమ్మడి జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, మండల సర్పంచ్ గుర్రమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై అభ్యర్థుల.. దేహదారుఢ్య పరీక్షలు

**కర్నూలు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 426 మంది ఎంపిక. పోలీసు నియామక పక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ లో 13 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి . కృష్ణ కాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షించారు. ఈ రోజు 800 మంది అభ్యర్థులకు గాను 617 మంది అభ్యర్థులు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 579 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 493 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 493 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 369 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 493 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 401 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 426 మంది అర్హత సాధించారు



## నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్..!



**కర్నూలు క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అదేశాల మేరకు కర్నూలు ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం అధ్వర్యంలో నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల్లో మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టిసారించి మోటార్ వాహనాల చట్టం ఉల్లంఘనపై మంగళారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర భ్ంగా మైనర్ డ్రైవింగ్‌చేసిన వాహనదారులకు కర్నూలు నగరంలోని కొత్తపేట దగ్గర ఉన్న కర్నూలు ట్రాఫిక్ రూల్స్ పాటిచాలని, త్రిబుల్ రైడింగ్ వెల్లరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, రాంగ్‌రూట్ వెల ్లకూడదని, హెల్మెంట్ తప్పక ధరించాలని, రోడ్డు ప్రమాదాల వద్ల జరిగే నష్టంల గురించి కర్నూలు డిఎస్పీ వివరించారు. ప్రతే ్యకంగా మైనర్ డ్రైవింగ్‌చేసిన వాహన చోదకుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మైనర్లకు ఎన్నిసారు చెప్పిన కౌన్సిలింగ్ ఇచ్చినా వారి ప్రవర్తనలో మార్పురానందున తదుపరి చర్యనిమిత్తం 20 వాహనాలను కర్నూలు ఆర్టీఓకు రాసి పంపడం జరిగిందన్నారు

## నర్సోజీ హత్యకేసులో.. 7 మంది ముద్దాయిలు అరెస్టు

**- క్షణికావేశంతో హత్యలు : జిల్లా ఎస్పీ**

**నంద్యాల క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** పెద్ద కొట్టాలగ్రామానికి చెందిన నర్సోజీ హత్యకేసులో ముద్దాయిలు 7 మంది కుమారి రవీంధ్ర, గుండెపోగుల రాజేష్ శిరివెళ్ల మండలం మహాదేవపురం, కాలే వెంకటరమణ మహానందిమండలం బుక్కాపురం, నక్క చిన్ననరసింహుడు అలియాస్ బుజ్జి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, మహానంది మండలం బస్సాపురం, జజ్జం నాగేంద్ర నంద్యాల మండలం పెద్ద కొట్టాల, సిందే జయశ్రీ పెద్ద కొట్టాల అనే ముద్దాయిలను అరెస్టు చేశామని వారి నుండి రెండు మోటార్ సైకిళ్లు, నేరానికి ఉపయోగించిన గొడ్డలి స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ జి రాముడు, నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారి మహేశ్వర్‌రెడ్డి, సిఐ తాలూక పిఎస్ అర్బన్ దస్తగిరి బాబులతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర భ్ంగా ఈనెల 4న పెద్ద కొట్టాలకు చెందిన నర్సోజీ అనే ఉపాధ్యాయుడు పాఠశాల విధులు ముగించుకొని వస్తుండగా ఊరిబయట ఇటికల బట్టీల వద్ద మృతుని భార్యతో అక్రమసంబధం పెట్టుకొని రవీంధ్ర, అతని స్నేహితులు కలిసి నర్సోజీని తలపై గొడ్డలితో దారుణంగా నరికి చంపారని తెలిపారు. మృతుని తల్లి రాంబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల తాలుక పిఎస్ అర్బన్‌లో హత్యకేసునమోదు అయింది. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు పర్యవేక్షణలో డిఎస్పీ అధ్వర్యంలో సిఐ దస్తగిరి బాబు కేసును వేగవంతం చేశారు. దర్యాప్తులోని భాగంగా చనిపోయిన నర్సోజీ భార్య జయశ్రీలు పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన కుమారి రవీంధ్రతో కొన్నాళ్లుగా అక్రమ సంబంధం ఉంది. అక్రమ సబంధంపై గొడవలు పడేవారు. పెద్దమనుష్యుల సమక్షంలో పంచాయితీ జరిగినా మనస్పర్థాలు ఉండేవి.



ముద్దాయి రవీంద్ర ఎంత చెప్పినా అదేవిధంగా అతనితో అక్రమ సంబంధం కొనసాగిసు ్తండేది. రెండు రోజుల ముందు నర్సోజీ రవీంధ్రలు గొడవలు పడ్డారు. భార్యను నర్సోజీ చాల ఇబ్బంది పెడుతున్నాడని అతన్ని చంపితే మనకు అడ్డు ఉండదని పన్నాగం పన్నారు. కలిసి స్కూల్‌ను వస్తుండగా దారిమార్గంలో ముద్దాయిలు ఈ దారుణానికి ఒడిగట్టారు. క్షణికావేశంతో హత్యలకు గురవుతున్నారని దీనివల్ల నిండైన సంసారాలు చిన్నభిన్నం అవుతున్నాయని ఎస్పీ తెలిపారు. హత్య కేసును చేధించిన సిఐ, ఎస్ఐ నాగరాజు, మోహన్‌రెడ్డిలను ఈసందర భ్ంగా ఎస్పీ

## వైసీపీ కార్యకర్తల ముఖ్య సమావేశం

**నందవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముగతి గ్రామంలో వైసీపీ నాయకులకు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు, కార్యకర్తలకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, మండల ఎంపీపీ లక్ష్మీదేవిలు సమవేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మేయర్ బి వై రామయ్యలు పాల్గొన్నారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ తండ్రి అశయాలు నేరవేర్చాలని ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ పార్టీని స్థాపించారన్నారు. నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవమ ్మ, మండల వైసీపీ కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి, వైసీపీ నాయకులు నాగులదిన్నె అతావుల్లా, రాజేష్‌కుమార్ శెట్టి, నాగప్ప, శరత్‌రాజు చిన్న కొత్తిలి సోమన్న, పెద్ద కొత్తుల నరసింహుడు, జోహరాపురం సోమశంకర్‌గౌడ్, గంగవరం వీరుపాక్షిరెడ్డి, సోమలగూడురు వెంకటేశ్వర్‌రెడ్డి, ఇబ్రహింపురం పురుశోత్తమ్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, కైరవాడి చాంద్, వెంకటేష్, మాచాపురం కోటేశ్వర గాలన్న, కనకవీడు వెంకటరాముడు, స్వామిదాసు, పేట ఉదయ్‌గౌడ్, ధర్మపురం రాఘవరెడ్డి, జగ్గుపురం రఘు వీరేష్, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## చెత్తలో కలసిన.. చెత్త బండి..!





2లో

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** స్వచ్ఛ బారత్ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్వచ్ఛత అవసరమే అనే నినాదములో ప్రభుత్వం మూడు చక్రాల సైకిల్‌లతో పాటు పొడి చెత్త, తడి చెత్తను సేకరించడానికి ప్రత్యేకంగా స్వచ్ఛ వాహనాలను లక్షల ఖర్చు చేసి కొనుగోలు చేసింది. అవి మూడు నాళ్ల ముచ్చటా మారి మూలన పడి పోవడముతో చెత్త బండి చెత్తలో కలిశాయి, వివరాలోకి వెళ్లితే కేంద్రము బిజేపి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే స్వచ్ఛబారత్ కార్యక్రమము ఎంతో అర్భాటముగా చేపట్టారు. ఇందులో బాగంగా పల్లెతో దేశానికి పట్టు కొమ్మలు అనే విదముగా పల్లెలో కూడా షెడ్లను ఏర్పాటు చేసి పొడి చెత్త మరొక వైపు తడి చెత్తను సేకరించి వాటిని షెడ్డుకుచేర్చి వాటినిద్వారా గ్రామాల్లో రైతులకు ఉపయోపడే సేంద్రీయ ఎరువులను తయారు చేయాలని ఉద్దేశ్యముతో ప్రభుత్వం ప్రక్రియను చేపట్టింది అనంత వరకు బాగనే ఉంది. కాని అచరణలో విఫలము అయ్యారనే వాదనలు వినిపిస్తున్నాయి.

## నంద్యాల జిల్లాలో 30 పోలీస్‌యాక్టు అమలు



**నంద్యాల క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్‌యాక్టు అమలు ఉందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు టిడిపి అధినేత నారా చంద్రబాబు రిమాండ్ నేపధ్యంలో జిల్లాలో ఎక్కడైనా అల్లర్లు, గొడవలు, నిరసనలు సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడ నిరసనలకు, ధర్నాలకు అనుమతులు లేవని ఎస్పీ తెలిపారు. నింధనలు ఉల్లంఘించే రోడ్లపైకి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సాధారణ జనజీవనానికి, రాకపోకలకు బలవంతంగా ఎలాంటి అసౌకర్యాలు కలిగించినా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. బలవంతంగా షాపులు మూయించినా పాఠశాలలు, కళాశాలలను మూయించినా అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## దయచేసి ఎటువంటి.. చందాలు అడగరాదు..!

**గ్రంథాలయాల్లో నిశ్శబ్దంగా ఉండండి... కొన్ని హోటళ్లలో పొగ తాగరాదు, పాఠశాలల్లో మేధావులు చెప్పిన సూక్తులు, అక్కడక్కడ గోడలపై ఇక్కడ పాస్ పోయరాదు, ఇలా వివిధ ప్రాంతాలను బట్టి పది మందికి కనిపించేలా, అర్థం వచ్చేలా గోడలపై రాతలు ఉంటాయి. అయితే ఈ ప్రభుత్వ కార్యాలయంలో మాత్రం దయచేసి ఎటువంటి చందాలు అడగరాదు అని గోడకు పేపర్ అతికించడం పలువురు మధ్య చర్చకు దారి తీసింది.**



2లో

**మిడుతూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త ;** మిడుతూరు మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధిఆరి గదికి తలపుల పక్కన గోడకు దయచేసి ఎటువంటి చందాలు అడగరాదు అని పేపర్‌లో రాసి గోడకు అతికించారు. కార్యాలయానికి వచ్చిన ప్రతిఒక్కరూ ఇది చదివి అర్థంకాక ముక్కున వేలు వేసుకుంటున్నారు..!

## ఘనంగా మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభము



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** విద్యార్థులు మానసి ఉల్లాసాన్ని నింపి శరీర దృఢత్వాని పెంచడానికి క్రీడా పోటీలు నిర్వహించడము ఏటా పరిపాటి అందులో బాగంగా మంగలవారము మండలస్థాయి క్రీడా పోటీలను యంఈఓ వెంకరామిరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ పోటీలు కోవెలకుంట్ల పట్టణంలోని పెద్ద గ్రౌండు అయన ప్రారంబించారు ఈపోటీలకు మండలంలోని రేవనూరు., భీమునిపాడు, గుల్లదుర్తి, పట్టణంలోని సెంట్ జోషప్, ప్రగతిపాఠశాల, ఉర్దుసూ ్కలు బాలికల పాఠశాల ప్రభుత్వ పాఠశాలలోని బాలబాలికలు పాలొ ్గనారని పిఈటి వెంకటేశ్వరరెడ్డి చెప్పారు. మొత్తం 9 రకాలు క్రీడాలను ఏరా ్పటు చేశామని చెప్పారు. ఇందులో కబడ్డి, కోకో త్రోబాల్ బాల్బ్యాట్మెంటన్, వాలీబాల లాంటి పోటీలను నిర్వహించామని చెప్పారు. ఈ పోటీలు ప్రదానో పాద్యాయుడు రాజయ్య నేతృత్వంలో నిర్వహించామని చెప్పారు. అనంతరము నియోజక వర్గ స్థాయిలో పోటీలు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు.

## కొమ్ము అర్జునకు బంగారు పతకం



**మిడుతూరు, సెప్టెంబర్12, ప్రభాతవార్త ;** మిడుతూరు లోని మోడల్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న కొమ్ము నాగరాజు, కొమ్ము నాగమణిల కుమారుడు కొమ్ము అర్జున్కు జంప్ రోప్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోటీల్లో బంగారు పతకం సాధించి, నేషనల్ పోటీలకు కూడా ఎంపికయ్యాడు. ఇటీవల గుంటూరు జిల్లా తెనాలి స్టేడియంలో జంపు రోప్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్త పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మిడుతూరు మోడల్ పాఠశాలకు చెందిన అర్జున్, కాశీ విశ్వనాథ్, మంజుల, భారతి, లక్ష్మి ప్రసన్న, సింధు, పుష్పావతి, వి.జె.సింధు, యోగితలు బంగారు, సిల్వర్, కాస్యం పతకాలు సాధించారు. ఇందులో నేషనల్ పోటీలకు ఆరు మంది ఎంపికయ్యారని, వచ్చే నెల 15, 16వ తేదీల్లో తెనాలిలో పోటీలు జరగనున్నాయని పి.డి.ఊర్మిళ తెలిపారు. గ్రామపెద్దలు కాతా రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ సలీం, పి.డి.ఊర్మిళల ప్రోత్సాహక సహకారంతో మా కుమారుడు అర్జున్ బంగారు పతకం సాధించాడని తల్లిదండ్రులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కారు అద్దం విలువ కట్టించిన పోలీస్ అధికారి

**కర్నూలు క్రైం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ప్రధాన కూడలి అయిన బిర్లా గేట్నందు పౌర పాటున కారు గ్లాస్ను ట్రాఫిక్ కానిస్టేబుల్ పగలగొట్టారు. ఈవిషయంపై కారు యజమాని ట్రాఫిక్ పోలీసులకు జరిగిన సంభాషణలో ట్రాఫిక్ పోలీసులు బాధితునికి గ్లాస్కి అయ్యే ఖర్చును ఇచ్చినట్లు ట్రాఫిక్ డిఎస్పీ తెలిపారు.

## మరణాల తగ్గింపుపై ఆసుపత్రి వైద్యులతో సమీక్ష సమావేశం



**కర్నూలు అర్బన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధ్వంతరి హాల్ నందు పలు విభాగాల వైద్యులతో మరణాలు తగ్గింపుపై వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకట రంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో ధ్వన్వంతరి హాల్లో రెండు (నెఫ్రాలజీ, మరియు గైనిక్)విభాగాలలో డెత్ కేసుల గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో జరిగిన మరణాలను రివ్యూచేసి వాటిని ఎలా తగ్గించాలి తగ్గించడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు మరియు చికిత్స లోటుపాట్లను తీసుకోవాల్సిన తగు చర్యల గురించి మంగళవారం వైద్యసిబ్బందితో చర్చించారు. ప్రతినెల రెండవ వారం మరణాలపై సమీక్ష నిర్వహిస్తామని తెఇపారు. పెషంట్కు సంబంధించిన ప్రతి ఇన్వెస్టిగేషన్ మరియు ట్రీట్మెంట్ కేసీట్లో పొందుపరచాలని వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి అదేశించారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్రెడ్డి, సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్రావు, అన్ని విభాగాల హెచ్ఒడిలు, డా.హరిచరణ్, శ్రీనివాసులు, డా.కొండారెడ్డి డా.ఇక్బాల్, హుస్సేన్, డా.విజయ ఆనందబాబు, డా.మాణిక్యరావు, ఆర్ఎంఒ డా.వెంకటరమణ, ఆసుపత్రి అడ్మిని స్రేటివ్ డా.శివబాల నగంజన్, డా.కిరణ్కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 'వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి-ఎస్ఐ'



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 12, ప్రభాతవార్త** మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసుకునే విగ్రహాలకు నిర్వాహకులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్రెడ్డి వెల్లడించారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక పోలీస్స్టేషన్లో స ంప్రదించి, వినాయకుడి ప్రతిమల ఏర్పాటు, నిమజ్జనం తదితర వివరాలు అందిం చి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారం విగ్రహాలను ఏర్పాటు చేయరాదని, ప్రజలు, వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ రమేష్రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

**చాగలమర్రి, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** అర్హులందరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని 1వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ చంద్రమ్మబాయి, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, చాగలమర్రి ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, ఎంపిటిసిలు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, వెంకటరాముడు, నాయకులు తబీబ్ బాబు, జగదీశ్వం రెడ్డి, గణేష్రెడ్డి, సుబ్బరాయుడు, చాంద్బాషా, రహిమాన్, దస్తగిరి, ప్రసాద్, పిచ్చల ప్రతాప్, వెంకటరమణ, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, ఎంపిడివో మహబూబ్దౌలా, ఈవోఆర్డీ సుదర్శన్రావు, పశువైద్యాధికారి సాయిబాబా, ఎంఈవో అనురాధ, ఏఈఉ కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఏపీవో నిర్మలా, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన పెన్షన్లు పంపిణీ



**చాగలమర్రి, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో 1,2 సచివాలయ పరిధిలో మంజూరైన నూతన పెన్షన్లను ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రెండు సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను సర్పంచ్ శంకరమ్మబాయితో కలిసి నగదు రూపంలో పంపిణీ చేస్తున్నమన్నారు. అలాగే మండలానికి 387 పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రకటించిన నవరత్నాలల్లో భాగంగా ప్రతి కుటుంబానికి కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నరన్నారు. ప్రతినెల 1వ తేదిన వలంటీర్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నయన్నారు. ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు శేషురమేష్, స్వామిరెడ్డి, ఎంపిటిసిలు పత్తినారాయణ, పవన్కుమార్, గోవిందయ్య, ఎంపిడివో మహబూబ్ దౌలా, ఈవోపీఆర్డీ సుదర్శన్రావు, ప్రతాప్, బొల్లవరం శ్రీనివాసరెడి , తిక్కన్న, గుర్రప్ప, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిది - ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు 19వ విడత సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా 16మంది లబ్దిదారులకు రూ.16.35లక్షల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ 19 విడల్లో ఇప్పటి వరకు బనగానపల్లె నియోజకవర్గంలోని 883 మంది లబ్దిదారులకు రూ.5,24,99,500లను చెక్కులను పేదలకు ఆరోగ్య చికిత్స కొరకు అందించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలోనిలేని జబ్బులకు మాత్రమే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ తరువాత ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలాంటిదని చెప్పారు. జిల్లా వైఎస్సార్సీపీ రైతు విభాగం మాజీ అధ్యక్షులు మంగవరపు శివరామిరెడ్డి, పార్టీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డు నూతన సచివాలయం ప్రారంభం



**నందవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థను తెచ్చిందని, రాష్ట్రంలో అవినీతికి వివక్షతకు తావు ఇవ్వకూడదని పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాల్సిన ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి గ్రామ వార్డు సచివాలయాలకు శ్రీకారం చుట్టారని జమ్మలమడుగు శాసన మండలి సభ్యులు జిల్లా సచివాలయ కో-ఆర్డినేటర్ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డి, బి వై రామయ్యలు ప్రారంభించారు. మంగళవారం మండల పరిధిలోని గురజాల గ్రామంలో శ్రీరామలింగేశ్వరసా ్వమి ఆలయంలో ప్రత్యే ్యక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల్లో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు అందుబాటులో ఉంటాయి. పెన్షన్ కావాలన్నా, రేషన్కార్డు కావాలన్నా, ఇంటి పట్టాలు కావాలన్న, తాగునీటి సఫరా సమస్య ఉన్నా, సివిల్ పనులకు సంబంధించిన పనులున్నా, వైద్యం, ఆరోగ్యం గానీ, రెవిన్యూ గానీ, భూముల సర్వే శిశు సంక్షేమం డెయిరీ ఫౌల్టి రంగాల సేవలు గానీ ఇలాంటి ఎన్నో గ్రామ సచివాలయాల్లో ఆర్జీ పెట్టకున్న 72 గంటల్లోనే సమస్య పరిష్కరిస్తారు. అర్హత ఉన్న ఏ ఒక్కరు తమకు ప్రభుత్వ పథకాలు అందలేదన్న బాధపడే సమస్య ఇకపై ఉండదు. ప్రతి పేదవాడి ముఖంలో నిరునవ్వు చూడాలన్నదే ఈప్రభుత్వ లక్ష్యం. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రామ సచివాలయాలు బాగ సద్వినియోగం చేసుకోవాలి. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యే ్యయమ అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ శివారెడ్డి గౌడ్, జడ్పీటిసి నిఖీల్ చక్రవర్తి, ముగతి సర్పంచ్ వీరుపాక్షిరెడ్డి గురజాల సర ్పంచ్ వీరస్వామి, వైసీపీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రాజారెడ్డి, గంగవరం సర్పంచ్ శివన్న, మిట్ట సంపూరం నరసింహులు, ఎల్లాగౌడ్, రమేష్గౌడ్, దత్తాత్రేయగౌడ్, బసవరాజ్ గౌడ్, అధికారులు, రెవిన్యూ అధికారి నిత్యానందరాజు ఎంపిడిఓ దశరథరామయ్య, ఎస్ఐ పి తిమ్మయ్య, ఈఓపిఆర్డీ ఈశ్వరయ్య, పిఆర్ఏ ఈ జయన్న, ఆర్డబ్ల్యుఎస్ వెంకటరాముడు, పంచాయితీ సెక్రెటరీ పెద్దిరెడ్డి కానిస్టేబుల్ రాముడు, నాగరాజు, వీరేష్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరన్న కుటుంబానికి టీడీపీ ఎల్లవేళల అండగా ఉంటుంది - బీవీ



**గోనెగండ్ల సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబుకు ఏసీబీ కోర్టులో బెయిల్ రాలేదనే బెంగంతో గుండెపోటుకు గురై మృతి చెందిన అలువాల వీరన్న కుటుంబానికి ఎల్లవేళల టీడీపీ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మృతి చెందిన వార్త తెలుసుకున్న అనంతరం మంగళవారం ఉదయం అలువాల గ్రామానికి వెళ్లి వీరన్న మృతదేహంకు పార్టీ కండువా కప్పి నివాళి అర్పించారు. గ్రామంలో వీరన్న మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన భార్య పిల్లలకు బీవీ ఓదార్చరు. వారికి పార్టీ అదుకుంటుందని బీవీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ అలువాల గ్రామంలో గత 35 ఏళ్లగా టీడీపీ పార్టీలో క్రియశీలకంగా వీరన్న పనిచేస్తున్నాడని, అయితే వీరన్నకు చంద్రబాబునాయుడు అంటే అమితమైన ప్రేమ. గ్రామ టీడీపీ బూత్ కన్వీనర్గా పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. వీరన్నకు అనుకోకుండా అనారోగ్యం చోటు చేసుకోవడంతో కుటుంబసభ్యులు బాడీ చెకప్ చేయించి ట్రీట్మెంట్ కోసం కర్నూలు లోని అమీలియో ఆసుపత్రిని తీసుకువెళ్లారు. అక్కడ బాడీ చెకప్ చేసి నాలుగురోజుల ఇక్కడ ఉండాలని వైద్యులు సూచించారని తెలిపారు. చంద్రబాబునాయుడిని నంద్యాలలో అరెస్టు చేయడం మరుసటి రోజు కోర్టులో హాజరు పరచడం తదితర వార్తలు తెలుసుకొని మానసికంగా కుంగిపోయడు. తన ఇష్టమైన నాయకునికి ఎంత కష్టం వచ్చిందని తన కుటుంబసభ్యుల దగ్గర వాపోయడని తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు చంద్రబాబుకు బెయిల్ రాకపోవడంతో తీవ్ర మానసిక వత్తిడికి లోనయ్యడు. దీంతో గుండెపోటు వచ్చింది. ఈకారణంగా వీరన్న మృతి చెందాడని బీవీ తెలిపారు. మృతునికి భార్య కర్రెక్క, ముగ్గురు కుమారులు, ఒక కుతురు ఉన్నారని వారికి అండగా పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, అలువాల సర్పంచ్ భాషా, రమేష్నాయుడు, హనుమంతరెడ్డి టీడీపీ నాయకలు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ-నాణ్యత-లోపం

- అధికారులకు కూడా చిక్కడు దొరకడు

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సర్వశిక్ష అభియాన్ ఏఈ



**అవుకు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** నాడు-నేడు మనబడి కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను, నాణ్యమైన విద్యను అందించడానికి మరియు ప్రైవేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెడుతూ ప్రతి పాఠశాల రూపురేఖలను మారుస్తూ వస్తుంటే అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నాణ్యత మరియు పర్యవేక్షణ లోపం వల్ల పాఠశాల బేస్మటానికి వేసిన కడ్డీలు బయట పడడంతోపాటు ఫ్లోరింగ్ దెబ్బతినడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత అధికారి పర్యవేక్షించకుండా అధికారులకు సైతం సంబంధిత అధికారి ఎటువంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొంత మంది అధికారులు పేర్కొంటున్నారు. సంబంధిత సర్వశిక్ష అభియాన్ ఏఈ విధుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ అధికారులకు మరియు ప్రజలకు అందుబాటులో ఉండడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ప్రభుత్వ పాఠశాలకు మంజూరైన అదనపు గదుల పట్ల నిర్లక్ష్యం వహించి కొన్ని లక్షల రూపాయలను వృథాగా ఖర్చు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నారు. సరైన అవగాహనలేక అదనపు గదులను పాఠశాల భవనం పై నిర్మించాలని పాఠశాల పైకప్పు తొలగించిన తరువాత ఉన్నతాధికారులు పరిశీలించి పాఠశాల భవనానికి అదనపు గదుల ఏర్పాటుకు అనుకూలంకాదని చెప్పడంతో ఆఘమేఘాల పై పైకప్పుకు ఏర్పరిచిన రంధ్రాలను గుట్టుచప్పుడు కాకుండా పూడ్చివేయడం జరిగిందని తెలియజేస్తున్నారు. ఇలా అవగాహన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని తెలియజేస్తున్నారు. ఇలా నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత ఏఈ పై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు మరియు ప్రజా సంఘాల నాయకులు తెలియజేస్తున్నారు. ఈ విషయం పై ప్రభాతవార్త సర్వశిక్ష అభియాన్ ఏఈని వివరణ కోరగా నాడు-నేడు మనబడి కార్యక్రమంలో ఫేస్-2లో చిన్న చిన్న పనులను మాత్రమే పూర్తి చేయాలని అధికారులు తెలియజేశారని వాటిని త్వరలోనే పూర్తిచేస్తామని ఆయన తెలియజేశారు.

## మతసామరస్యానికి ప్రతీక శ్రీశ్రీశ్రీ పెద్దరాజుస్వామి ఉరుసు



**బేతంచెర్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గూటుపల్లెలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సద్గురు పెద్దరాజుస్వామి ఉరుసు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం అర్థరాత్రి గంధం కార్యక్రమంలో స్వామివారి ఉరుసు పీఠాధిపతి సద్గురు సయ్యద్ అక్బర్ బాషా ఖాద్రీ, ఉపపీఠాధిపతి సద్గురు సయ్యద్ షా ఖాద్రీల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుంది. ముందుగా పీఠాధిపతి ఇంటి నుండి మంగళవాయిద్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామి వారి గంధం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 13వ తేది ఉరుసు, 14వ తేది జియారత్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వేలాది మంది భక్తులు ఎన్నో ఏళ్లుగా స్వామివారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నా భక్తులకు తగిన విధంగా మరుగుదొడ్ల ఏర్పాటు కొరవడడంతో గ్రామంలో కొందరు దాదాపు 30 మరుగుదొడ్లను ఆధునిక హంగులతో నిర్మించడంతో ఎలాంటి అసౌకర్యం జరగకుండా స్వామివారికి ఉరుసు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీఠాధిపతులు, గ్రామపెద్దలు తెలిపారు.

## నారాయణ కళాశాలలో ప్రేషర్స్ డే సెలెబ్రేషన్స్



**కర్నూలు విద్య, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కర్నూలు నారాయణ కళాశాల 120 బ్రాంచికి చెందిన విద్యార్థులు కర్నూలులోని రావూరి గార్డెన్ నందు ప్రేషర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునానరు. ఈసందర్భంగా కర్నూలు నారాయణ కళాశాల కోర్ డీన్ పి లింగేశ్వర్రెడ్డి గౌరవ అతిథిగా విచ్చేసి విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలోల శ్రద్ద చూపి అన్నిరంగాల్లో ఉత్తీర్ణత కనబరచాలని ప్రోత్సహించారు. తరువాత జెఈఈ, మెయిన్స్, ఎంసెట్, ఈఏపీసెట్, అడ్వాన్స్డ్ జెఈఈ2023, ఐపిఈ-2023లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. కళాశాల డీన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్రెడ్డి, డిజిఎం టి గోవర్ధన్రెడ్డి, అధ్యాపక బృందం ఈకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నందికొట్కూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర పశుసంవరన్ధక శాఖ వారి ఆధ్వర్యంలో పశు పోషణ రైతుల సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన జీవాలకు నట్టల నివారణ, పారుడు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమాన్ని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ప్రారంభించారు. మంగళవారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు పశు సంవవర్ధక శాఖ అధికారులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా గొర్రెల, మేకల వాటి యాజమానులు తమ జీవాలను ఎలా సంరక్షించుకోవాలో అవగాహన సదస్సులు నిర్వహించి సూచించాలని, నట్టల నివారణ, పారుడు వ్యాధికి ఎలాంటి మందులు వాడాలో తెలుపాలన్నారు. అనంతరం నంద్యాల జిల్లా డిప్యూటి డైరెక్టర్ డా.రమణమూర్తి మాట్లాడుతు పశు సంవర్ధశాఖలో 50శాతం సబ్సిడితో మిశ్రమ దాణామృతం ఒక కేజీ రూ.5.50 పైసలకు అందుబాటులో ఉందని, గడ్డి కోసే యంత్రం 25శాతం సబ్సిడితో రూ.20,382లకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నందికొట్కూరు మండలంలో ఉన్న జీవవాలన్నింటికి ఉచితంగా పశుసంవర్ధశాఖ ఉచితంగా వేయడం జరిగిందని, వ్యాధి టీకాలు వేసేటప్పుడు 12 అంకెలతో కూడిన చెవిపోగు వేయించుకోవాలని, నిర్ణీత గడువులోగా టీకాలు వేయించుకోవాలని డా.జి.రవిబాబు తెలిపారు. దాదాపు 250 జీవాలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.డి.వరప్రసాద్, పశువైద్యాధికారులు డా.డి.నిర్మలాదేవి, డా.పి.షణ్ముకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సునకాల దాడిలో మేక పిల్లల మృతి



**నందవరం, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మండల పరధిలోని కనకవీడు గ్రామంలో సునకాల దాడిలో 34 మేక పిల్లలు మృతి చెందాయి. మంగళవారం కనకవీడు గ్రామానికి చెందిన కురువ బతుకప్ప కుమారుడు కురువ రమేష్ గత మూడు సంవత ్సరాల నుండి గొర్రె మేకలను మేపుతూ జీవనం సాగించేవాడు. సోమవారం 70 మేకలను అరుబయట మేపు కొని సాయంకాలం ఇంటికి చేరుకున్నారు. కురువ రమేష్ వారి కుటుంబ సభ్యు లతో రాత్రి నిద్రించారు. అయితే 34 మేకలకు గాను 20 రోజుల క్రితం 34 మేకపిల్లలు జన్మించాయి. సోమవారం అర్ధ ్రరాత్రి గ్రామ సునకాల దాడిలో 34 మేక పిల్లలు విగతజీవుగా పడి వున్నవి. వాటినిచూసి కుటుంబ సభ్యులు బోరు మంటూ విలపించారు. దాదాపు వాటి విలువ సుమారు రూ.1,50,000 ఉం టుందని ఈ నష్టాన్ని ప్రభుత్వం తరుపున మమ్ములను అదుకోవాలని కోరారు.

## కెజిబివి స్కూల్లో విద్యార్థినికి ఫుడ్పాయింజన్...

**- ఆసుపత్రిలో పట్టించుకొని వైద్యులు - ఆసుపత్రిలో సెల్ఫోన్ చుస్తు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్న ప్రభుత్వ డాక్టర్లు**



**నంద్యాల విద్య, సెప్టెంబ రు 12, ప్రభాతవార్త:** నం ద్యాల జిల్లాలోని గోస్పాడు మండల కేంద్రంలోని కస్తూ రి పాఠశాలలో ఓ విద్యార్థి నికి ఫుడ్పాయిజన్ అయిం ది. విషయం అధికారులు తల్లిదండ్రులకు తెలపగా వారు వెంటనే మోటార్ సైకిల్పై నంద్యాల ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ఓపిలో ఉన్న వైద్యసిబ్బంది పట్టించుకోకపోవడం అక్కడికి తీసుకువచ్చిన తల్లిదండ్రులు, బంధువులు డాక్టర్పై అగ్రహం వ్యక్తం చేశారు. డాక్టరు వచ్చిన విద్యార్థిని పరీక్షించకుండా సెల్ఫోన్లో వాట్సప్ చాటింగ్ చెక్చేసుకుంటూ ఉండడం సోషల్ మీడియాలో హాల్చల్ చేసింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న బాలికను కాపాడాల్సిన డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహారించడం విశేషం. ప్రభుత్వాసుపత్రిలో పనిచేసే వైద్యులు ప్రజల కోసం పనిచేయాలని నిర్లక్ష్యం వహించిన డాక్టర్పై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. హాస్టల్ నిర్వాహకులు నాసిరకం భోజనం పెట్టారా లేక ఇంకెతమందికి ఫుడ్పాయిజన్ అయిందో అంటూ నిర్లక్ష్యంగా వ్యవహారించారని ఫుడ్పాయిజన్ అయిన కారణాలు అధికారులకు ఎందుకు తెలపలేదని జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ ్యవహరిస్తున్న కెజిబివి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## కరెంట్ తీగలు తగిలి హమాలి మృతి

- విద్యాధ్ఘాతానికి ట్రాన్స్కో అధికారులే కారణం

- అధికారుల నిర్లక్ష్యంపై కన్నెరజేసిన కార్మికులు



**కోడుమూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ప్రతి రోజు మూటలు మోసుకుంటూ బతుకుఈడ్చుకుంటూ జీవనం సాగిస్తున్న హమాలి నాగరాజు (42) అనే కూలీ మంగళవారం సాయంత్రం విద్యాధ్ఘాతానికి మృతి చెందాడు. సాయంత్రం స్వంత పనిమీద పట్టణ శివారు ప్రాంతానికి వెళ్లిన నాగరాజుకు అక్కడ కరెంటు తీగలు కిందకు వేలాడుతున్న విషయాన్ని గమనించలేదు. దీనిని గమనించని నాగరాజుకు అకస్మాతుగా కరెంట్ తీగలకు చెతులు తగలడంతో విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. ఈ సంఘటన చూసిన అక్కడ ఉన్న చూపరులు ప్రమాదం జరిగిన చోటకు వచ్చేలోపే నాగరాజు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ అనుబంధ సంస్థ ఎఐటియుసి కార్మిక సంఘాల ప్రతినిధులు అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ మృతికి కారుకులైన అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం చెందారు. మృతికి కారుకులైన హమాలి నాగరాజుకు న్యాయం జరగాలని నిరసిస్తూ స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర అరగంట సేపు రాస్తారోకోను నిర్వహించారు. అధికారుల అలస్వతంపై కార్మిక సంఘాలు నినాదాలు చేశారు. కోట్ల సర్కిల్ దగ్గర తలపెట్టిన ఆందోళన కార్యక్రమం దగ్గరకు వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు వచ్చి వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించారు. విద్యుత్ ప్రమాదానికి కారుకులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదానికి గురైన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, ఎఐటియుసి కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న నాగరాజు కుటుంబం నేడు కరెంటు తీగలకు మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కొల్పోయింది.

## జూపాడుబంగ్లా ఎస్సైగా మారుతిశంకర్



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** బదిలీలలో భాగంగా జూపాడుబంగ్లా మండలం ఎస్సైగా మారుతిశంకర్ మంగళవారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య నందికొట్కూరుకు ఎస్సైగా నియమితులయ్యారు. అలాగే నంద్యాలలో వి.ఆర్.లో ఉన్న జగన్మోహన్ యాదవ్ మిడుతూరు ఎస్సైగా నియమితులైనట్లుగా ఉత్తర్వులు వెలువడ్డాయి.